06ATP27_06ATP27.qxd 17-12-2023 PM 10:39 Page 1



## పట్టు రైతులను నిలువునా ముంచేస్తున్న కర్ణాటక చాకీ సెంటర్లు

**- ఆంధ్ర రైతులే వారి టార్గెట్- చోద్యం చూస్తున్న అధికారులు**

గుడిబండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త



మడకశిర నియోజకవర్గంలో పట్టు రైతులకు చాకీ సెంటర్లు చుక్కలు చూపిస్తున్నారు. పట్టు రైతుల బలహీనతను ఆసరాగా చేసుకుని చాకీ సెంటర్ల నిర్వహకులు అందిన కాడికి దోచుకుంటున్నారు. హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్‌లో దాదాపు 80 శాతం పట్టు గూళ్లు మడకశిర నియోకవర్గం నుండే వెళ్తోంది. మరీ ముఖ్యంగా గుడిబండ మండలం నుండే వెళుతుంటే అతిశయోక్తికాదు. అంతగా పట్టు రైతులు లేని కర్ణాటక రాష్ట్రం పావగడ, శిరా, హిరియూరు, బాగేపల్లి, గౌరిబిదనూరు తాలూకాలలోని లింగదహళ్లి, పావగడ, యాదలడుకు, కొడాలగుట్ట, గోపికుంటె, బాగేపల్లి, గౌరిబిదనూరు, హొసహళ్లి, జోగేనహళ్లి సాసులకుంటె తదితర గ్రామ స్థాయి, పట్టణాల్లో చాకీ సెంటర్లు ఏర్పాటు చేసుకొని ఎలాంటి నియమనిబంధనలు పాటించకుండా ఆంధ్ర రైతుల జీవనోపాధితో ఆటలాడుతున్నారు. 100 గుడ్ల పట్టు పురుగులకు దాదాపు 4500 రూపాయలు వసూలు చేస్తూ నాణ్యత లేని పురుగులను రైతులకు కట్టబెట్టి ప్రతి రైతు నుంచి ఒక పంటకు గరిష్టంగా 15వేల వరకు ముక్క పిండి వసూలు చేస్తున్నారు. రోజూ లక్షల్లో వ్యాపారం నిర్వహిస్తూ ఆంధ్ర రైతుల బలహీనతను ఆసరాగా చేసుకుని అందినకాడికి దోచుకుంటున్నారు. ఈ విషయం పట్టు పరిశ్రమ శాఖ అధికారులకు తెలిసినా స్థానికంగా పట్టు పురుగులు పెంపకంలో ఎలాంటి చొరవ తీసుకోకపోవడం, రైతులకు అందిస్తున్న పట్టు పురుగుల నాణ్యతను పరిశీలించకపోవడం శోచనీయం. ప్రభుత్వం నుంచి కూడా పట్టు రైతులకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందకపోవడం, ఈ చాకీ సెంటర్ల నిర్వాకంతో పట్టు రైతులు పట్టు పంటలో దిగుబడులు రాక అప్పులపాలై నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని మడకశిర నియోజకవర్గం అక్రమంగా సరఫరా చేస్తున్న పట్టు పురుగుల నాణ్యతను పరిశీలించి పట్టు రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం

కొత్తచెరువు, డిసెంబర్ 17, ప్రభాతవార్త



సీనియర్ పెన్షనర్లను సన్మానిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కొత్తచెరువు పెన్షనర్ల భవనం నందు ఆదివారం 41వ జాతీయ పెన్షనర్‌ల దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిఆల్ల పెన్షనర్ల సంఘం అధ్యక్షులు బి.రామకృష్ణయ్య, జనరల్ సెక్రెటరీ ఎంవి నాగార్జున శెట్టిలు మాట్లాడుతూ, జాతీయ పెన్షనర్ల దినోత్సవం గురించిజాతీయపెన్షనర్ల సంగం అధ్యక్షులు డిఎస్ నకార పెన్షనర్ల కొరకు సుప్రీం కోర్టులో చేసిన పోరాటం గురించి వివరించారు. పెన్షనర్ల సమస్యలు, ఆదాయపు పన్ను చెల్లింపు గురించి వివరించారు. శ్రీసత్యసాయి తాలూకా పరిధిలో 80 సంవత్సరాలు దాడిన 7 మంది సీనియర్ పెన్షనర్లు సూర్యనారాయణ రెడ్డి, ఆర్.బయపరెడ్డి, కడియాల చలపతి, జి.వెంగముని, జి.నారాయణస్వామి, గోగుల వెంకటరాముడు, పి.జగన్నాథ గుప్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఆంజనేయులు, తలిపినేని రామప్ప, ఎ.వెంగన్న, ఎం.రామాంజినేయులు, బి.వెంకటరత్నం, ఎన్.ఈశ్వరప్ప, అబ్దుల్ అజీజ్, నారాయణరెడ్డి, నాగభూషణ, ఎం.అమీర్, ఎల్.వి.ప్రసాద్, టి.సుబహాన్, గఫార్‌సాబ్, బి.శివయ్య, దేవంద్రగుప్త, కడియాల జయరాములు, డా.నాగభూషణాచారి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ చొరవతోనే పాఠశాలల్లో సర్వతోముఖాభివృద్ధి

పుట్టపర్తి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



వైఎస్‌ఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చొరవతోనే నేడు ప్రభుత్వ పాఠశాలలు సర్వతోముఖాభివృద్ధి సాధించాయని వైఎస్‌ఆర్‌టిఎఫ్ శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ, గత 70 సంవత్సరాలలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పాఠవాలల అభివృద్ధికి 5 సంవత్సరాల కాలంలో 5 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. కార్పోరేట్ స్థాయిలో పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నారని, ఐఎఫ్‌పి ప్యానెల్స్, ట్యూబ్‌లు పేదల ప్రజలకు అందించారన్నారు. తాము చదువుకుంటునప్పటి నుండి 2019 వరకు తమ పాఠశాలలను తామే శుభ్రం చేసుకునే వారమని, మరుగుదొడ్లు కూడా లేక ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా ప్రతి పాఠశాలకు మౌళిక సదుపాయాలు, మరుగుదొడ్లు, పనిచేసేందుకు రూ.6 వేల జీతంతో ఒక వ్యక్తిని నియమించి వాటిని శుభ్రం చేయిస్తున్నారని, వాచ్‌మెన్‌లనుకూడా పాఠశాలలకు పెట్టారన్నారు. నాడు-నేడు మూడవ ఫేజ్ పూర్తయితే విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు పంపాల్సిన అవసరం ఉండదని, జగనన్న అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మాట నెరవేర్చారని, కోవిడ్ లాంటి మహమ్మారిని రెండు సంవత్సరాలపాటు ఎదుర్కొని, బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. సిపిఎస్ రద్దు చేసి జిపిఎస్ తెచ్చి ఇంకా మెరుగైన అంశాలు చేర్చేందుకు సూచనలు ఇవ్వాల్సిందిగా కోరారన్నారు. జగన్ పాలనలో అన్ని సామాజిక వర్గాలు అభివృద్ధి చెందాయని,దూరదృష్టితో ఓట్ల కోసం కాకుండా విద్య, వైద్య రంగాలకు దాదాపు 80 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. దళారివ్యవస్థ లేకుండా వాలంటీర్, సచివాలయం, ఆర్‌బికెల ద్వారా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నారన్నారు. కావున ముఖ్యమంత్రిగా మరో మారు జగనన్నకు అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలియజేశారు.

## బాబు వస్తేనే.. భవిష్యత్తుపై గ్యారెంటీ

అగళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త



కరపత్రాలను పంపిణీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చేపట్టిన బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఆర్‌జి హళ్లిలో ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశ ంపార్టీ నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. బాబు ముఖ్యమంత్రి అయితే మహిళలకు జిల్లాలో ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహలక్ష్మి కింద ఇంటిలో ఎంత మంది మహిళలు ఉంటే అంత మందికి 1500 రూపాయలు ఇవ్వడంతోపాటు 3 గ్యాస్ సిలెండర్లు ఫ్రీ, ఒక్కొ రైతుకు పెట్టుబడి సాయం కింద 20వేలు, నిరుద్యోగులకు 3వేల రూపాయల నిరుద్యోగభృతి ఇవ్వడంతోపాటు సంక్షేమకార్యక్రమాలను తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగిస్తుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కుమారస్వామి, తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్‌చార్జ్ రఘు, నాయకులు శివన్న, చిక్కప్ప, శ్యామన్న, మంజన్న, అఖీమ్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం ముగింపు బహిరంగ సభను జయప్రదం చేద్దాం

**- టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత**

పెనుకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సవిత

యువగళం పాద యాత్ర ముగింపు బహిరంగ సభను జయప్రదం చేద్దాం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యని ర్వహక కార్యదర్శి సవిత అన్నారు. ఆదివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. కోట్లాది మంది ప్రజల గొంతుకనే లోకేష్ తన గళంగా వినిపించాలరన్నారు. యువగళం పాదయాత్ర అన్ని ప్రాంతాల్లో సరికొత్త రికార్డులను నెలకొల్పిందన్నారు. లో కేష్ పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి వైసీపీ నాయకులు దాడులకు పాల్పడ్డారని ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన జగన్‌రెడ్డి పాదయాత్రను అడ్డుకునేందుకు రకరకాల విన్యాసాలు చేశారని మండి పడ్డారు. అసమర్థ పాలనపై గళం విప్పితే సమస్యలను విశ్లేషించుకోవడం మాని ప్రశ్నిస్తున్న లోకేష్ గొంతు నొక్కాలని చూశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తేదేపా సాధించబోయే విజయాలకు యువగళం జైత్రయాత్ర బాటలు వేసిందన్నారు. యువగళం పాదయాత్ర ప్రజా చైతన్యంలో సంపూర్ణ విజయవం సాధించిందని ఈ నెల 20వ తేది భోగాపురం మండలం పోలీపల్లిలో ముగియనున్నదన్నారు. ముగింపు సభకు పెద్ద ఎత్తున నాయకులు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమ్ణంలో మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, అడదాకులపల్లి, మాజీ సర్పంచు ప్రసాద్, మాజీ వైస్ సర్పంచు సుబ్రహ్మణ్యం, త్రివేంద్రనాయుడు, వాసుదేవరెడ్డి, గుట్టూరు శ్రీనివాసులు, వీరచిన్న, మద్దిలేటి రాము, శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## 6వ రోజుకు అంగన్‌వాడీల నిరసనలు

అగళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త



బస్టాండ్‌లో మానవ హారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల నిరసన 6వ రోజుకు చేరుకుంది. ఆదివారం అంగన్‌వాడీ కార్యకర్తలంతా చేరి అగళి బస్టాండ్‌లో మానవ హారంగా ఏర్పడి తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. సిఐటియుసి జిందాబాద్ అంటూ నినాదాలు చేయడంతోపాటు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జీతం 26వేలకు పెంచాలని రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అందించాలని, అనవసర యాప్‌లను తొలగించాలని, ఐదు రోజులుగా తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించగా 6వరోజు ఆదివారం కావడంతో అగళి బస్టాండ్‌ప్రాంతంలో మానవ హారంగా ఏర్పడి తమ నిరసనను తెలియజేశారు. చాలిచాలని జీతాలతో ఉద్యోగం నెట్టుకొస్తున్నామని, నిత్యవసర సరుకుల ధరలు చూస్తే ఆకాశాన్ని అంటాయని తమ కనీస డిమాండ్లను పరిష్కరించక మమ్మల్ని ఇబ్బంది పెట్టడం ప్రభుత్వానికి సమంజసమా అని ప్రశ్నించారు. వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న వైకాపా నాయకుడు అశ్వర్థ నారాయణ

గుడిబండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త



సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు

మడకశిర పట్టణంలో పలు శుభ కార్యాలలో వైకాపా సీనియర్ నాయకుడు అశ్వర్థ నారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా వాసవి దేవస్థానంలో నిర్వహించిన పద్మప్రియ రాఘవేంద్ర, సంగీత శాంతన్, యాదవ్ కళ్యాణ మండపంలో నిర్వహించిన హేమలత సమీమంతం మమక్షత్సవంలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, వాగేష్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, సంతోష్, గోపాలకృష్ణ, న్యాయవాది ఫళారం లోకేష్, ఎంజారప్ప తదితరులు పాల్గొన్నారు.

## అక్రమమద్యం, ఇసుక రవాణాపై సెబ్ అధికారుల దాడులు





పట్టుబడ్డ అక్రమ మద్యం చూపుతున్న సెబ్ అధికారులు ,పట్టుబడ్డ అక్రమ ఇసుక ట్రాక్టర్‌ను చూపుతన్న సెబ్ అధికారులు

పుట్టపర్తి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో అక్రమ మద్యం, ఇసుక రవాణాపై సెబ్ అధికారులు దాడులు నిర్వహించి పలు కేసులు నమోదు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయ వర్గాలు అందించిన సమాచారం మేరకు తనకల్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ ఒక ముద్దాయిపై ఎన్‌డిపిఎల్ కేసు నమోదు చేసి 192 కర్నాటక మద్యం పాకెట్లు, తూముకుంట చెక్‌పోస్టులో రెండు ఎన్‌డిపిఎల్ కేసులు నమోదు చేసి 80 కార్ణటక మద్యంపాకెట్లు, హిందూపురం సెబ్ పరిధిలో 2 ఎన్‌డిపిఎల్ కేసులు నమోదు చేసి 120 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. హిందూపురం మున్సిపాలిటీలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 4 టన్నుల ట్రాక్టర్‌ను సీజ్‌చేసి వ్యక్తిపై కేసు నమోదు చేసి హిందూపురం స్టేషన్‌లో అప్పగించినట్లు తెలియజేశారు. అలాగే మడకశిర సెబ్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణ చేస్తుండగా 3టన్నుల ఇసుక కలగిన ట్రాక్టర్‌ను సీజ్ చసి ఒకవ్యక్తిపై కేసునమోదుచేసి మడకశిర పోలీసులకు అప్పగించినట్లు తెలియజేశారు.

## వాల్మీకుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వాల్మీకి నాయకులు

అమరాపురం.డిసెంబర్ 17,ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లాలో పిలేరు నియోజకవర్గంలో జరిగిన వాల్మీకుల ఆత్మీయుల సమావేశంలో సత్యసాయి జిల్లాకు చెందిన వాల్మీకి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఇందులో ముఖ్య అతిధులుగా పాల్గొన్న వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు అంబికా లక్ష్మినారాయణ,రాష్ట్ర వాల్మీకి సేవా బీసి సెల్ కార్యదర్శి తమ్మడేపల్లి అనిల్ కుమార్,మంజునాథ్,చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు బాబు నాయుడు,సాయి జ్యోతి,హరి,పులివెందుల శేఖర్,కర్నూలు జిల్లా రాము తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాల్మీకుల ఐక్యత కొనసాగాలని ప్రభుత్వం ఎస్టీ జాబితాలో వాల్మీకులను చేర్పించే విధంగా కృషి చేద్దాం అని వారు పేర్కొన్నారు.

## మళ్లీ తెరమీదకు బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయం స్వాధీనం అంశం

**-స్వాధీనం చేసుకోవాలని ఉత్తర్వులు వెలువరించిన దేవాదాయశాఖ కమీషనర్-హైకోర్టు స్టే ఇచ్చిన అంశంపై కమీషనర్ ఎలా ఉత్తర్వులిస్తారని గ్రామస్థుల ప్రశ్న-స్వాధీనం కోసం ఆలయానికి వెళ్లిన ఈఓకు గడువు కోరిన ప్రస్తుత కమిటీ**

ఉరవకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త



బూదగవి గ్రామంలోని చోళరాజుల కాలంనాటి రాష్ట్రంలోనే 2వదిగా చెప్పబడే సూర్యనారాయణస్వామి ఆలయం

మండల పరిధిలోని బూదగవి గ్రామం లోగల చోళరాజుల కాలంనాటి ప్రసిద్ధ సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని దేవాదాయశాఖ స్వాధీనం చేసుకునే అంశం మళ్లీ తెరమీదకు వచ్చింది. గత ఏడాది కూడా ఈ అంశంపై దుమారం చెలరేగి అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకుల బలప్రదర్శనకు వేదికై చివరి హైకోర్టుకు చేరగా నాడు ఆలయం స్వాధీనానికి ఉత్తర్వులు వెలువరించిన జిల్లా సహాయ కమీషనర్ ఆదేశాలు చెల్లవని గ్రామస్థులే ఆలయాన్ని కమిటీగా ఏర్పాటు చేసుకొని నిర్వహించాలని కోర్టు స్టే ఇచ్చింది.



ఆలయంలో గ్రామస్థులతో గ్రూప్ టెంపుల్స్ ఈఓ అంగదాల క్రిష్ణయ్య

నాటినుండి నేటి వరకు గ్రామస్థులు ఏర్పాటు చేసుకున్న కమిటీ ఆధ్వర్యంలో ఆలయ నిర్వహణ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే నవంబర్ 6న రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ ఆలయాన్ని స్వాధీనం చేసుకోవాలని గ్రూప్ టెంపుల్స్ ఈఓకు ఉత్తర్వులు వెలువరించారు. దీంతో ఈ అంశంపై మళ్లీ ఒకమారు దుమారం రేగుతోంది. ఆలయ స్వాధీనానికి కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వుల విషయాన్ని ప్రస్తుతం ఆలయ కమిటీకు, గ్రామస్థులకు చెప్పడానికి గాను గ్రూప్ టెంపుల్స్ ఈఓ అంగదాల క్రిష్ణయ్య ఆలయానికి వెళ్లగా గ్రామస్థులు కొందరు ఆలయ స్వాధీనాన్ని వ్యతిరేకించినట్లు సమాచారం. హైకోర్టు స్టే ఇచ్చిన అంశంపై కమీషనర్ ఎలా ఉత్తర్వులు ఇస్తారని ప్రశ్నించినట్లు తెలిసింది. తమకు సమయం ఇవ్వాలని మా అడ్వకేట్‌తో మాట్లాడి చెబుతామని చెప్పినట్లు సమాచారం. ఏదిఏమైనా సూర్యనారాయణస్వామి ఆలయ స్వాధీనం అంశంపై వర్గవిభేదాలు చెలరేగే అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి.

## బాబుషూరిటీ.. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

మడకశిర టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



బాబుషూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

రాష్ట్ర ప్రజలకు బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తుందని తేదేపా నాయకులు అన్నారు. పట్టణంలోని 16, 17వ నాగన్న కుంట, సి.సి బండల వార్డులలో ఆదివారం బాబుషూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, పట్టణ అధ్యక్షుడు మనోహర్, డాక్టర్ కృష్ణమూర్తిలు మాట్లాడుతూ.. గడచిన నాలుగున్నరేళ్లలో వైకాపా ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు ఏమి లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బటన్‌రెడ్డి మారి ప్రజలపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపాడన్నారు. పరిపాలనను పక్కన పెట్టి, సంక్షేమం ముసుగులో అభివృద్ధిని విస్మరించారన్నారు. గతంలో రహదారి సౌకర్యం కల్పించాలని కోరుకునే ప్రజలు నేడు కనీసం గుంతలు పూడ్చండని మొరపెట్టుకునే పరిస్థితి కల్పించారన్నారు. ఇటువంటి నియంతృత్వ పాలన గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు, కార్యదర్శి పుల్లయ్యచౌదరి, టిడిపి నాయకులు మల్లికార్జున, బూత్ కన్వీనర్‌లు శివ, వైజాక్ రమేష్, ఐటిడిపి శంకర్, కార్యదర్శిలు, సంతోష్, మంజు శ్రీకాంత్ తనోజ్ మురళీ బాబు, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైనచోట సిస్టం ట్యాంకులు

**-ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత**

ఉరవకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త



బోరు వేయిస్తున్న సర్పంచ్ మీనుగ లలిత తదితరులు

పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైనచోట సిస్టం ట్యాంకులు ఏర్పాటు చేస్తున్నామని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత అన్నారు. పట్టణంలోని లక్ష్మినరసింహ కాలనీలోని మజీదు వెనుక 1.2 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిస్టం ట్యాంకు కోసం నూతన బోరు ఏర్పాటుకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర ్పంచ్ మీనుగ లలిత మాట్లాడుతూ పంచాయతీ ఆధ్వర్యంలో పట్టణంలో ఇప్పటికే బోర్‌వెల్ సిస్టం ట్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవసరమైనచోట ఏర్పాటు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, వార్డు సభ్యుడు ముష్కిన్‌సాబ్, టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖాజా మైనుద్దీన్, పాఠశాల కమిటీ చైర్మెన్ శర్మాస్, వైసీపీ నాయకులు జోగి భీమన్న, హనుమంతు, జిలాన్, శర్మాస్, రామకృష్ణ, ఆరె రాజశేఖర్, తాజు, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మీనుగ హనుమప్ప

**-ఉత్తర్వులు వెలువరించిన పార్టీ కేంద్ర కార్యాలయం**

ఉరవకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త



వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీనుగ హనుమప్ప

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని నింబగల్లు గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు మీనుగ హనుమప్ప నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా మీనుగ హనుమప్ప మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను మరొక మారు ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా ఎస్సీ సెల్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డికు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గా భవాని ఆలయంలో భక్తిశ్రద్ధలతో చండీ హోమం

**-వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం, భక్తులకు అన్నదానం**

ఉరవకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త



గ్రామోత్సవంలో అమ్మవారి ఉత్సమూర్తులు

పట్టణంలోని స్థానిక వైకేపీ కార్యాలయం పక్కనగల దుర్గాభవాని ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మార్గశిర పంచమి ఆదివారం ఆలయ 7వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. అర్చకులు ఫణిస్వామి బృందం ప్రాతఃకాలంలో అమ్మవారికి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, విశేషద్రవ్యములతో అభిషేకం, గణపతి సుబ్రమణ్యపూజ, సుబ్రమణ్య స్వామి, మల్లేశ్వరస్వామివార్లకు రుద్రాభిషేకం, చండీ హోమం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దర్శించుకొని కుంకుమార్చనలు నిర్వహించారు. మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం కొనసాగగా సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో అమ్మవారి ఉత్సవమూర్తిని కొలువుదీర్చి మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. దారిపొడవునా అమ్మవారి మాలదారుల నృత్యాలు, కీర్తనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం

గుంతకల్లు టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



సీనియర్ సిటిజన్స్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పట్టణ, రూరల్ పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి.మస్తానప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పి.నారాయణస్వామి, జనరల్ సెక్రటరీ కె.మస్తానప్ప పెన్షనర్ల సమస్యలపై చర్చించారు. అనంతరం 80 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజన్స్ పి.అశ్వత్థ నారాయణ, కె.లింగప్ప, బి.సరోజిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాబుపీరా, బండేగౌడ్, సుంకన్న, వీరభద్రయ్య, పంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం

**-హాజరైన పెన్షనర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.నారాయణస్వామి-నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన ముఖ్య అతిధులు**

ఉరవకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త



పెన్షనర్ల దినోత్సవంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వెనుకగల ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనం ఆవరణంలో ఆదివారం జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం, సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. తాలుకా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.క్రిష్టప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి పెన్షనర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.నారాయణస్వామి, సబ్ ట్రెజరీ అధికారి డి.నాగేంద్రబాబు, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ కె.సుధాకర్, బజార్ బ్రాంచి మేనేజర్ వీరేంద్రనాథ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తొలుత డి.ఎస్.నకర చిత్రపటానికి పూలమాలవేసి నివాళురల్పించిన అనంతరం విశ్రాంత ఉద్యోగుల పతాకాన్ని అధ్యక్షులు కె.క్రిష్టప్ప ఆవిష్కరణ అనంతరం సంఘం వార్షిక ఆర్థిక నివేదికపై చర్చ జరుగగా కార్యదర్శి ఎన్.వెంకటస్వామి వార్షిక నివేదిక, కోశాధికారి కె.చెన్నరాయుడు ఆర్థిక నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ఐకమత్యంతో ఉండి హక్కులను సాధించుకొంటూ ఎందరిలోనో స్ఫూర్తిని నింపుతున్నారన్నారు. ఉరవకొండ అసోసియేషన్ రాష్ట్రంలోనే ఉత్తమ అసోసియేషన్‌గా పేరు సంపాధించిందన్నారు.

**70 సంవత్సరాల వయస్సు నిండిన విశ్రాంత ఉద్యోగులకు సన్మానం:**

కాగా 70సంవత్సరాల వయసునిండిన విశ్రాంతఉద్యోగులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో షాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలుఅందించారు. యస్.అబ్దుల్‌ఖాధర్, యు.విజయలక్ష్మి, యం.విజయలక్ష్మి, సి.కొల్లారప్ప, బి.అబ్దుల్ మజీద్, జి.బుగ్గయ్య, కె.అలీమాబీ, కె.యం.బసవరాజు, కె.సాంబయ్య,యం.వసంతకుమారి, యం.నాగయ్య, పి.కోటేశ్వరరావు, పి.చంద్రశేఖర్,టి.లలితకళ,వై.ఆనంద్,పి.దాదాపీర్‌ఖాన్, ఎ.ఎఫ్.ఆరోగ్యమేరి, నల్లమ్మ, పి.పోతప్ప, యం.గట్టప్ప, కె.శివమ్మ, కె.కుళ్లాయప్ప, యం.దస్తగిరి, ఇ.శ్రీరాములు సన్మానం అందుకున్నవారిలో ఉన్నారు.

## సుబ్రమణ్యేశ్వరునికి పాలతో శత రుద్రాభిషేకం

**-భక్తిశ్రద్ధలతో నవగ్రహ పరస్పర రుద్ర స్వాహాకారాలు**

**-నేడు స్వామివారి కళ్యాణోత్సవ, గ్రామోత్సవం**

ఉరవకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త



శ్రీ సుబ్రమణ్ణేశ్వరునికి 108 లీటర్ల పాలతో శత రుద్రాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని సుబ్రమణ్ణేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 15వ తేదీ నుండి జరుగుతున్న స్వామివారి షష్టి ఉత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మార్గశిర శుద్ధ పంచమి ఆదివారం స్వామివారి మూలవిరాట్‌కు 108 లీటర్ల పాలతో శత రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అనంతరం నవగ్రహ పరస్పర రుద్ర స్వాహాకారము,మహామంగళహారతి కార్యక్రమాలు ఆలయ అర్చకులు వి.పి.దివాకర శర్మ, వి.పి.నాగరాజుశర్మ, పి.శివకుమారశర్మ బృందం ఆధ్వర్యంలో కొనసాగాయి. సాయంత్రం స్వామివారి కళ్యాణోత్సవానికి లగ్న పత్రిక, దీక్షాహవనము, నాగమండలారాధన, కుంకుమార్చనలు జరుగ్గా పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం అభిజిత్ లగ్నంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్ణేశ్వరస్వామి కళ్యాణోత్సవం, సాయంత్రం గ్రామోత్సవం జరుగనుండగా రాత్రి ఉయ్యాలసేవ, శయనోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని అర్చకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలిఛైర్మెన్ యం.సి.కరిబసప్ప, కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య, ఆలయ అర్చకులు వి.పి.దివాకర శర్మ, వి.పి.నాగరాజు శర్మ, పి.శివకుమారశర్మకార్యకర్తలు కె.రామారావు, డా॥కె.కె.ప్రసాద్ పాల్గొన్నారు.



ప్రత్యేకాలంకరణలో శ్రీ సుబ్రమణ్ణేశ్వరస్వామి మూలవిరాట్

